# వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
శుక్రవారం 29.05.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## సిద్ధరామయ్య రాజీనామా..



**ముఖ్యమంత్రి పదవికి గుడ్‌బై**
**శివకుమార్‌కు మార్గం సుగమం**
**రాజ్యసభ ఆఫర్ తిరస్కరించా**
**కర్ణాటక రాజకీయాలు వీడబోనంటూ సిద్ధు ప్రకటన**

**బెంగళూరు, మే 28 :** కర్ణాటకలో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్రంలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన సిద్ధరామయ్య గురువారం తన పదవికి రాజీనామా చేసి తన బద్ధ శత్రువైన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. రాష్ట్ర గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ రాష్ట్రంలో లేని కారణంగా సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను గవర్నర్ కార్యదర్శికి అందజేశారు. గత కొన్ని రోజులుగా ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్యతో హోరాహోరీ పోరు సాగించిన డీకే కుల సమీకరణాలు సమతుల్యంగా ఉండేలా చూసేందుకు ఇద్దరు, ముగ్గురు డిప్యూటీలతో కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. తన రాజీనామా అనంతరం కొద్దిసేపటికే విలేకరుల సమావేశంలో సిద్ధరామయ్య మాట్లాడుతూ తాను కొత్త ముఖ్యమంత్రికి మార్గం సుగమం చేస్తున్నానని చెప్పారు. రెండు రోజుల క్రితం పార్టీ అధిష్ఠానం నన్ను పదవి నుండి తప్పుకోవాలని కోరింది. అందుకే నేను రాజీనామా చేశాను అని 2006లో కాంగ్రెస్‌లో చేరిన సిద్ధరామయ్య అన్నారు. పార్టీలో మనస్పర్థలు ఏర్పడ్డాయన్న ఊహాగానాలను తోసిపుచ్చుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ఒకే కుటుంబంగా ఉంటుందని సిద్ధరామయ్య నొక్కి చెప్పారు. కర్ణాటక రాజకీయాల్లోనే చురుకుగా కొనసాగుతానని, జాతీయ స్థాయి పాత్రను చేపట్టాలన్న ఆసక్తి లేదని సిద్ధరామయ్య తెలిపారు. తన రాజీనామా తర్వాత రాజ్యసభ సీటు ఇస్తామన్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రతిపాదనను తిరస్కరించినట్లు ఆయన వెల్లడించారు. జాతీయ రాజకీయాల పట్ల నాకు ఆసక్తి లేదు. ఎమ్మెల్యేగా నాకింకా రెండేండ్ల పదవీకాలం ఉంది. కర్ణాటక కోసం పనిచేస్తాను అని ఆయన చెప్పారు. హైకమాండ్ నాకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. వద్దని చెప్పాను అని ఆయన తెలిపారు. సిద్ధరామయ్య రాజీనామాను నిరసిస్తూ ఆయన మద్దతుదారులు పలుచోట్ల ఆందోళన చేశారు.

## మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా

**ఇరాన్ బందర్ అబ్బాస్ పోర్టు సమీపంలో అమెరికా దాడి**
**ప్రతీకారంగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు**



**దుబాయి, మే 28:** పశ్చిమాసియాలో మళ్లీ మిలిటరీ ఘర్షణలు మొదలయ్యాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ డ్రోన్ స్థావరంపై అమెరికా నేవీ దాడి చేయగా, ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడింది. ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టు సమీపంలో బుధవారం మూడు బాంబు పేలుళ్లు జరిగాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో ఇరాన్ భూభాగంలో ఉన్న డ్రోన్ స్థావరంపై అమెరికా నౌకాదళం దాడి చేసింది. తమ నౌకలపై ఇరాన్ నాలుగు ఆత్మాహుతి డ్రోన్లను ప్రయోగించిందని అమెరికా మి లిటరీ సెంట్రల్ కమాండ్ గురువారం ఆరోపించింది. వాటిని మధ్యలోనే కూల్చేశామని, ఐదో డ్రోన్‌ను ప్రయోగించేందుకు సిద్ధమవుతుండగా ఆ లాంచ్‌పాడ్‌పై దాడి చేసి ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఆత్మరక్షణ కోసమే ఈ దాడులు చేసినట్లు పేర్కొంది. అమెరికా దాడులకు ప్రతీకారంగా ఆ దేశానికి చెందిన సైనిక స్థావరంపై క్షిపణి దాడులు చేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. గురువారం ఉదయం 4.30 గంటల సమయంలో ఈ దాడులు జరిగాయి. అయి తే, ఏ దేశంలోని బేస్‌పై దాడి చేశారన్న విషయం వెల్లడించలేదు. కానీ, తమపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు జరిగాయని అమెరికా మిత్రదేశం కువైట్ ప్రకటించింది. ఈ పరస్పర దాడుల్లో ప్రాణ, ఆస్తి నష్టం గురించి ఆయా దేశాలు వెల్లడించలేదు. అమెరికా దాడులను ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘీ ఖండించారు. శత్రుదాడుల నుంచి తమ దేశ సార్వభౌమత్వం, సమగ్రతను కాపాడుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి తమపై పదేపదే దాడులు చేస్తోందని ఆరోపించారు.

## పరస్పర సహకారంతో
# జలవివాదాల పరిష్కారం

**రాష్ట్రాలకు ప్రధాని మోదీ సూచన**

**న్యూఢిల్లీ, మే 28:** అంతర్రాష్ట్ర జలవివాదాలను పరస్పర సహకారం, సకాలంలో అనుమతులు, సాంకేతిక పర్యవేక్షణ మొదలైనవాటి ద్వారా పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని మోదీ సూచించారు. కరువుపీడిత బుందేల్‌ఖండ్‌కు నీరిచ్చేందుకు చేపట్టిన మధ్యప్రదేశ్‌లోని కెన్-యూపీలోని బెత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టును ఆదర్శంగా తీసుకోవాలని గురువారం 'ఎక్స్'లో తెలిపారు. దీర్ఘకాలిక నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జలసంరక్షణ, భూగ ర్భ జలాల రీచార్జ్, సమర్థ నీటిపారుదల సౌకర్యాల కల్పనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు రాష్ట్రాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. బుధవారం ఆయ న ఆధ్వర్యంలో 51వ ప్రగతి సమావేశం జరిగింది. ఇందులో 9 రాష్ట్రాల పరిధిలో చేపట్టిన రూ.30 వేల కోట్ల విలువైన రైల్వే, విద్యుత్, రోడ్ల ప్రాజెక్టులపై సమీక్ష జరిపారు. ప్రాజెక్టుల అమలులో ఆలస్యం జరిగితే ఖర్చులు పెరగడమే గాక.. పౌరులకు సకాలంలో అత్యవసర సేవలు అందకుండా పోతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాలువల వ్యవస్థను సరికొత్తగా వినియోగించుకోవాలన్నారు. కాలువల వెంబడి, వాటిపైన సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని.. హరిత ఇంధన ఉత్పత్తికి వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. దీనివల్ల భూవినియోగాన్ని, నీటి ఆవిరి



నష్టాలను తగ్గించుకోవచ్చని.. పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

# తెలంగాణపై ఎన్నాళ్లీ అక్కసు?

**మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ**
**పన్నెండు ఏండ్లయినా అస్తిత్వంపై ఆగని దాడులు**
**నాడు అసెంబ్లీలో తెలంగాణ పదాన్నే టీడీపీ నిషేధించింది**
**ఇప్పుడు ఆ పార్టీ దళారీ తెలంగాణ పదమే లేదంటున్నడు**
**ప్రస్తుతం కామ్రేడ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని కామ్రేడ్ రేవంత్‌రెడ్డి పెట్టారు**
**తెలంగాణ సమాజం ఆలోచించుకోకుంటే నష్టమే**



**ఖైరతాబాద్, మే 28 :** ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన 12 ఏండ్ల తర్వాత కూడా పరాయి పాలకులకు ఇంకా తెలంగాణ నేలపై అక్కసుపోలేదని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆక్రోశం వెళ్లగక్కారు. ఒకప్పుడు అసెంబ్లీలో తెలంగాణ పదాన్నే తెలుగుదేశం పార్టీ నిషేధించిస్తే.. నిన్న తెలంగాణ టీడీపీకి చెందిన ఓ దళారి తెలంగాణ పదమే లేదంటూ వ్యాఖ్యానించాడని.. ప్రస్తుతం అమీర్‌పేట మైత్రివనంలో కామ్రేడ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని కామ్రేడ్ రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని.. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఇంకా తెలంగాణ అస్తిత్వంపై దాడులు ఆగలేదని స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ సమాజం ఆలోచించుకోకుంటే చాలా కష్టాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు సుగ్గనూతుల యాకయ్య రచించిన 'గోలకొండ పత్రిక సాహిత్య, సాంస్కృతిక చైతన్యం' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ సంపాదకులు కట్టా శేఖర్‌రెడ్డి, కె రామచంద్రమూర్తి, ఎన్ వేణుగోపాల్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రకు ఒక ఉమ్మడి గతం ఉన్నదని, తర్వాత క్రియాశీల వంస్తమానం, ఆ తర్వాత భవిష్యత్తు ఉందని, దాని నుంచే మనం నేర్చుకుంటున్నామని చెప్పారు. ముఖ్యంగా 1969 ఉద్యమానికి 16 సంవత్సరాల ముందే ఈ ప్రాంతంలో ఉన్న పరిణామాలను వెలుగులోకి తెచ్చిన ఘనత గోలకొండ పత్రిక ఎడిటర్ సురవరం ప్రతాప్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. భారతదేశంలో హైదరాబాద్ విలీనం, ఆ తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ, ఆ తర్వాత పరిణామాల చరిత్ర గోలకొండ పత్రికలో దొరుకుతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో మానుకొండ చలపతిరావు విగ్రహాలు పెట్టారని, కానీ అక్కడ సురవరం ప్రతాప్‌రెడ్డి విగ్రహాన్ని పెట్టాల్సి ఉన్నదని చెప్పారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌కు సైతం సురవరం నామకరణం చేయాలని సూచించారు. కట్టా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నాడు తెలంగాణ జర్నలిస్టులందరూ ఈ ప్రాంత చరిత్రను తెలుసుకొనే ప్రయత్నం జరుగుతున్న తరుణంలో విలీనం కాలం, ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది?, ఎలాంటి వక్రీకరణలు జరిగాయి?, చెన్నై నుంచి ఆంధ్రా విడిపోయినప్పుడు ఏం జరిగిందనే విషయాలను గోలకొండ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి పత్రికలను తిరిగేసి సమాచారాన్ని సేకరించారని గుర్తుచేశారు. ఆంధ్రుల చరిత్ర గురించి సురవరం ప్రతాప్‌రెడ్డి రాశారు కానీ, తెలుగు అంటూ రాయలేదని చెప్పారు. త్రిలింగ, తెలింగ నుంచి తెలంగాణ వచ్చిందని, ఆంధ్రా అనేది మనపై రుద్దారని, ఉత్తర భారత సంస్కృత పండితులు ఆంధ్రా అనే పదాన్ని తీసుకొచ్చి తెలుగుకు తగిలించారని కొన్ని పుస్తకాలు రాశాయని పేర్కొన్నారు. ఇలాంటి తవ్వితే చాలా అంశాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. కేయూ విశ్రాంత ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత, పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ చిల్ల మల్లేశం, హేతువాత సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్ వేదాంత, కాకతీయ ప్రభుత్వ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గండు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 4 రాష్ట్రాల్లో బీజేపీకి కొత్త అధ్యక్షులు



**న్యూఢిల్లీ, మే 28:** బీజేపీ నాయకత్వం నాలుగు రాష్ట్రాలకు కొత్త సారథులను నియమించింది. కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా ఢిల్లీ అధ్యక్షుడయ్యారు. పంజాబ్ అధ్యక్షుడిగా సర్దార్ కేవల్‌సింగ్ ధిల్లాన్, హరియాణాకు అర్చనా గుప్తా, త్రిపురకు అభిషేక్ దేబ్రాయ్‌లను జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నియమించినట్లు పార్టీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. హర్ష్ మల్హోత్రా ప్రస్తుతం తూర్పు ఢిల్లీ ఎంపీగా ఉన్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డురవాణా, హైవేల శాఖల సహాయ మంత్రిగా పనిచేస్తున్నారు.

# ఆదివాసీ విద్యార్థుల సర్టిఫికెట్ల జారీలో జాప్యం

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఫిర్యాదు చేసిన ఆదివాసీ సంఘాలు



వాస్తవం : చర్ల

ఏజెన్సీలో ఆదివాసీ విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జరుగుతున్న జాప్యంపై గురువారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు ఆదివాసీ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు.ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ, చర్ల తహసీల్దార్ షెడ్యూల్ చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా, ఫిర్యాదులపై నెలల తరబడి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ముఖ్యంగా సుబ్బంపేట జీపీఓ ఆదివాసీ విద్యార్థులను సర్టిఫికెట్ల జారీ విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, డబ్బులు ఇచ్చిన వారికి వెంటనే జారీ చేస్తున్నారని విమర్శించారు.రెవెన్యూ అధికారుల తీరు మారకపోతే జూన్ నెలలో చర్ల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇర్పా రాజు, జీఎస్పీ జిల్లా కార్యదర్శి గొంది లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకు ఇదే చొరవతో పని చేయాలి

## జిల్లాలో వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు
## తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలి
## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
## టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ఈ ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసే వరకూ అధికారులు ఇదే చొరవతో పని చేస్తూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.వరి ధాన్యం సేకరణ, తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందకుండా క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం, అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం కొనుగోలు కేంద్రాల వద్ద నుండి అపరల్ పార్క్ కు హమాలీలను తరలించడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, తదితర అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ గురువారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.జిల్లాలో నిన్నటివరకు 2 లక్షల 23 వేల 709 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని, వర్షం కారణంగా ధాన్యం తడిస్తే రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అవగాహన కల్పించి, ధాన్యం కొనుగోలు చేస్తామనే భరోసా క్షేత్ర స్థాయిలో కల్పించాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వారీగా ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ పై ఆరా తీసి, ప్రక్రియ వేగవంతంగా సజావుగా పూర్తయ్యేవరకు అధికారులు ఇదే చొరవతో పని చేయాలని, రాబోయే వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో ఉన్న హమాలీలను ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయడం కోసం అపరల్ పార్క్ కు తరలించాలని, తద్వారా వాహనాలు తొందరగా అన్ లోడింగ్ జరిగి అవసరమైన కేంద్రాలకు వాహనాలను పంపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసేలా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు సూచించారు.వాహనాల కొరత లేకుండా సరైన పర్యవేక్షణ చేయాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా చూడాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# గ్రామీణ వైద్యుల కేంద్రాలపై తనిఖీలు నిలిపివేయాలి

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం వినతి



వాస్తవం : చర్ల

గ్రామీణ వైద్యుల ప్రథమ చికిత్స కేంద్రాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి జరిమానాలు విధించడాన్ని నిలిపివేయాలని కోరుతూ ఆర్ఎంపీ, పీఎంపీ, సీపీ అండ్ ఈపీ సంఘం నాయకులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు.జిల్లా అధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు, మండల గౌరవ అధ్యక్షులు కొప్పుల రాంబాబు, మండల అధ్యక్షులు తాళ్లూరి రంగారావు, ప్రధాన కార్యదర్శి ఎడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు.ఉన్నత చదువులు చదివి, అనుభవజ్ఞులైన వైద్యుల వద్ద 5–10 ఏళ్లు పనిచేసి గ్రామీణ ప్రాంతాల్లో 20–30 ఏళ్లుగా ప్రథమ చికిత్స అందిస్తున్నామని, ఆకస్మిక తనిఖీలతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ వైద్యులను గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చి, కొత్త వ్యాధులపై అవగాహన కల్పించి సేవలను ఉపయోగించుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పోచం అనంతరాములు, బత్తుల వెంకటేశ్వర్లు, పుప్పాల రంజిత్ కుమార్, కిరణ్, దాగం శ్రీనివాసరావు, బొల్ల వెంకటేశ్వర్లు, ఇర్పా మురళి, సాధనపల్లి మహేష్, చింత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని ఆదుకోవాలి



## 4 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని న్యూడెమోక్రసీ డిమాండ్

వాస్తవం : చర్ల

తీవ్ర ఎండలతో వడదెబ్బకు గురై మృతిచెందిన కొమ్మినేని శ్రీనివాసరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, 4 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ డిమాండ్ చేశారు.40 ఏళ్లుగా ఊరూరు తిరిగి చిత్తుకాగితాలు ఏరుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ ఇద్దరు కుమారులను చదివిస్తున్న శ్రీనివాసరావు, బుధవారం ఎండ తీవ్రతకు వడదెబ్బ తగిలి మరణించారని తెలిపారు. కుటుంబ పెద్ద మరణంతో భార్య, ఇద్దరు కుమారులు దిక్కులేనివారయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు వెంటనే స్పందించి పంచనామా, పోస్టుమార్టం నిర్వహించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 4 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. పిల్లల చదువులకు దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి న్యూడెమోక్రసీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# మహానాడులో ఎన్టీఆర్‌కు ఘన నివాళి ఎమ్మెల్యే జోగేశ్వరరావుతో కలిసి పాల్గొన్న కొత్తపల్లి రామాంజనేయులు



వాస్తవం : చర్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని మండపేటలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడులో చర్ల రైతు క్లబ్ చైర్మన్, టీడీపీ జిల్లా నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు జోగేశ్వరరావు తో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులతో కలిసి సందడి చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలుగు జాతి గర్వకారణమైన ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జర్నలిస్టు సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# చర్ల-గోంపల్లి మధ్య ఈతవాగు వంతెన పరిశీలన

## 2 కోట్ల ప్రతిపాదన, త్వరలో నిధులు మంజూరు

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



వాస్తవం : చర్ల

చర్ల-గోంపల్లి మధ్య ఉన్న ఈతవాగుపై నిర్మించనున్న లెవెల్ వంతెనను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాలుగా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఈతవాగు వల్ల ఎదుర్కొంటున్న కష్టాలు తమకు తెలుసని అన్నారు.మన్యం ప్రాంతంలో వంతెనలు, రోడ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.ఈతవాగు వంతెన సుమారు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే నిధులు మంజూరవుతాయని వెల్లడించారు. అటవీ గ్రామాల నుంచి మండల కేంద్రాలకు రహదారుల అనుసంధానం చేసే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆత్మ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, మండలాధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, చీమలమర్రి మురళి, పోలిన లంక రాజు, జవ్వాది రవికుమార్, మమ్మనేని అరవింద్, మడకం పద్మ, పాత్రు బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనులలో జాప్యం ఎందుకు

## వెల్డింగ్ మానయ్యగుంతలో పడితే గోవిందా



వస్తవం : అందోల్

అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది జోగిపేట అభివృద్ధి పను లు కోట్ల రూపాయ లు మంజూరు అయిన పనులు నత్త నడకననడుస్తున్నయి. జోగిపేట రోడ్డు వెడల్పు పనులకు 20 కోట్లు మంజూరు అయ్యాయి అవి సంగుపేట అండర్ బ్రిడ్జి నుండి అన్న సాగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు సాగాయి. సంగుపేట్ నుండి అందోల్ అంబేద్కర్ స్టాచ్ వరకు రోడ్డు వెడల్పు పనులు పూర్తయినప్పటికీ జోగిపేట అంబేద్కర్ విగ్రహం నుండి అన్నా సాగర్ వరకు రోడ్డు పనులు చేయాల్సి ఉండగా పెట్రోల్ పంపు వరకు పనులు ఆగిపోయాయి, అక్కడ రోడ్డు విస్తరణ కోసం కంకర వేసి ఉంచి వదిలేశారు దాంతో వాహనాలు వెళ్ళగానే దుమ్ము లేచిపోయి వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి, ముఖ్యంగా మధ్యలో వెల్డింగ్ వానయ్య ఇంటి వద్ద కల్వర్టు కోసం రోడ్డు కిరువైపులా రెండు పెద్ద పెద్ద గుంతలు తవ్వారు. తీరా కల్వర్టు నిర్మించకపోవడంతో ఆ గోతులలో నీరు నుండి ప్రమాదాలకు నిలయంగా మారింది, వాహనదారులు కొద్దిగా ఆదమరిస్తే ఆ నీటిలో పడిపోతారు. ఇది వదిలేసి మూడు నెలలు కావస్తున్న సంబంధిత అధికారులు మాత్రం దాన్ని పట్ట నట్లు వదిలి చేశారు. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిపోయింది. ఇప్పటికైనా అధికారులు అందించి సదరు ట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి పనులు పూర్తి చేయించాలని లేదా సదరు కాంట్రాక్టర్ ను మార్చాలని ప్రయాణికులు ప్రజలు కాల నీవాసులు కోరుతున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులుని కలిసిన నత్తి మల్లేష్ ముదిరాజ్



వాస్తవం : మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చంద్రరావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.రాష్ట్రంలో రైతన్నలు పడుతున్న కష్టాలను చూసి కదిలిన బీజేపీ యంత్రాంగం" రైతు గోస-బిజెపి భరోసా" మూడు రోజుల కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా బిజెపి రాష్ట్ర రథసారథి రామచంద్రరావు ని నత్తి మల్లేష్ ముదిరాజ్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో బక్రీద్ పండుగ వేడుకల్లో పాల్గొన్న కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

పట్టణంలోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి...మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన ఈద్గా కమిటీ సభ్యులు..రాష్ట్ర ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్ వెంకటస్వామి.మా కుటుంబం ముస్లిం సాంప్రదాయాలను గౌరవిస్తుంది.మా నాన్న నేను ఇప్పటికీ షేర్వాణి ధరిస్తాను.ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ఇక్కడ ప్రజలు నన్ను ఖబ్రిస్తాన్ కోసం భూమి అడిగారు ఇప్పటికే ఆ భూమి ఫైల్ కలెక్టర్ దగ్గర ఉంది.త్వరలోనే ఖబ్రిస్తాన్ కోసం భూమి పనులు పూర్తి చేసి ఇస్తాను ముస్లిం మహిళలకు 400 కుట్టు మిషన్ లు ఇవ్వడం జరిగింది.ఇక్కడ నుండి మైనారిటీ కళాశాల, పాఠశాల షిఫ్ట్ చేస్తున్నారని అన్నారు.దాన్ని ఇక్కడే నడిచే విధంగా చర్యలు తీసుకుంటాను..చెన్నూరు మండలంలోని సోమనపల్లి గ్రామంలో 250 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం చేసుకుందాము.ఇక్కడ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కూడా శంకుస్థాపన చేసుకున్నాము ఇందులో నిరుద్యోగులకు మంచి శిక్షణ ఇచ్చి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము.

# చర్లలో శ్రీ ధన్వంతరి డెంటల్ హాస్పిటల్ ప్రారంభం



## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

వాస్తవం : చర్ల

చర్ల రఘు థియేటర్ రోడ్‌లో డాక్టర్ పెద్దాడ గీత ఆనంద్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ధన్వంతరి డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక దంత వైద్య పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి దంత వైద్య సేవలు అందుబాటులోకి తేవడం అభినందనీయమని, డాక్టర్ గీత ఆనంద్ గారి సేవలు చర్ల ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ పెద్దాడ గీత ఆనంద్ మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన దంత వైద్యం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

# ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె ఏడో రోజుకు



## కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

వాస్తవం : కాటారం

కాటారం మండలంలో ఐకేపీ వీఓఏలు తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీఓఏలు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ- తమకు కనీస వేతనం రూ. 20 వేలు చెల్లించాలని, సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించడంతో పాటు సాధారణ భీమా పరిమితిని రూ.20 లక్షలకు పెంచాలని కోరారు. విధుల నిర్వహణకు ట్యాబులు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, 58 జీవోను సవరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తమ సేవలు కీలకమని పేర్కొన్న వీఓఏలు, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్, ఉడుముల సునీత,కొండ శంకరవర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందారంలో సర్పంచ్ ఇంట బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వివేక్

## సౌభ్రాతృత్వానికి నిదర్శనమన్న స్థానికులు



వాస్తవం : జైపూర్

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామాన్ని సందర్శించారు. స్థానిక సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ స్వగృహానికి విచ్చేసిన మంత్రి, ఆయన కుటుంబ సభ్యులతో పాటు అక్కడికి చేరుకున్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. "సర్వమత సామరస్యమే మన సంస్కృతి"మంత్రి ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. "త్యాగానికి, సహనానికి, ప్రేమకు ప్రతీక బక్రీద్. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవించడం తెలంగాణ సంస్కృతి. ఇందారం గడ్డ సౌభ్రాతృత్వానికి మారుపేరు. సర్పంచ్ ఫయాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో హిందూ-ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉండటం అభినందనీయం. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికీ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నా" అని ఆకాంక్షించారు.ఆత్మీయ పలకరింపు మంత్రి రాకతో సర్పంచ్ ఫయాజ్ నివాసం సందడిగా మారింది. మంత్రికి ఫయాజ్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. బక్రీద్ ప్రత్యేక వంటకాలను మంత్రికి అందించారు. గ్రామంలో మైనారిటీల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఆటో కార్మికులకు నిత్యవసర సరుకుల పంపిణీ



వాస్తవం : గోదావరిఖని

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు సామాజిక సేవ కార్యక్రమం గోదావరిఖని పట్టణ చౌరస్తా అడ్డా-2 ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 40 మంది ముస్లిం ఆటో డ్రైవర్లకు బక్రీద్ సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు ఈ మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ సీనియర్ నాయకుడు జాహెద్ పాషా వెల్లడించారు అనంతరం ఆటో యూనియన్ అడ్డా-2 అధ్యక్షులు అన్ను భాయ్ కుమారుని ఉన్నత చదువుల కోసం వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం పార్టీ సీనియర్ నాయకులు జాహెద్ పాషా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయమని... ఆ ఉద్దేశంతోనే ఏ పండుగ వచ్చినా కూడా సంబంధిత సామాజిక వర్గానికి చేయూత అందించడమే వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు అలాగే పండుగపూట ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపేందుకే నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాటుపడుతున్నారని పేర్కొన్నారు ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాన్ని చూసేందుకే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు ఈ సందర్భంగా పండుగ పూట నిత్యవసరకులు అందించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డికి ఆటో కార్మిక సేవా సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఆటో కార్మిక సేవా సమితి అధ్యక్షుడు కడార్ల శ్రీధర్ పొలాడి శ్రీనివాసరావు బూరుగు వంశీకృష్ణ నారమళ్ళ రమేష్ జక్కుల ప్రేమ్ కుమార్ కొండ సురేష్ నూతి రాజ్ కుమార్ అస్లాం అంకూస్ పాల్గొన్నారు.

# వివోఏలకు సంఘీభావం తెలిపిన సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న వివోఏల ఆందోళనకు సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్ కుమార్, వార్డు సభ్యులు గనగోని బంటి గౌడ్, యాదవ సంఘం అధ్యక్షులు మాందాటి మల్లేశం పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివోఏలు కోరుతున్న ఆరు డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.తదనంతరం ఆందోళనలో పాల్గొన్న వివోఏలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అలాగే బీజేపీ మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఐకెపి వివోఏల పోరాటానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఎల్లారెడ్డిపేట బీజేపీ నాయకులు కూడా సంఘీభావం ప్రకటించారు.






# మత్తుకు బానిసలొద్దు

## డ్రగ్స్ రహిత సమాజంకై పాటుపాడుదాం

## యువత మేల్కొంటేనే భవిష్యత్తు

## డ్రగ్స్ నిర్మూలన కోసం

## తైక్వాండో బాలికల వినూత్న ప్రచారం






వాస్తవం : కోనరావుపేట

మత్తు పదార్థాలకు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.డ్రగ్స్, గంజాయి సేవించుటకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును చేతులారా చేజార్చుకుంటున్నారు.ఆ మత్తులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, తల్లిదండ్రులకు సమాజానికి భారంగా తయారవుతున్నారు. పోలీస్ యంత్రాంగం,అధికారులు,పాలకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రచారాలు, కార్యక్రమాలు నిర్వహించిన యువత మాత్రం మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. మత్తులో చేసిన పనులకు జైలు జీవితాలను కూడా అనుభవిస్తున్నారు. ఇలాంటి సమయంలో పోలీసులు,అధికారులు చేస్తున్న డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాల్లో తమ వంతుగా తైక్వాండో బాలికలు తోడ్పాటు అందిస్తున్నారు. కోనరావుపేట మండల సన్రైస్ తైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో బాలికలు డ్రగ్స్, మత్తుపదార్థాల కలిగి అనర్థాలపై డ్రాయింగ్ వేసి, తైక్వాండో స్టైలులో ప్రచారానికి తెరలేపారు. కిక్స్, స్ట్రెచింగ్, బ్యాలెన్సింగ్ పద్ధతుల్లో బాలికలు పోస్టర్లు పట్టుకొని ప్రచారం చేస్తున్నారు. బాలికలు తయారుచేసిన పోస్టర్లలో డ్రగ్స్ వద్దని చెప్పు.. యువత మేలుకో డ్రగ్స్ ను వదులుకో.. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం.. భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం.. పొగ తాగుట హానికరం లాంటి అర్థాలు వచ్చే విధంగా బొమ్మలు గీశారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం యువకులు మత్తు పదార్థాలకు బానిసలై వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, వాటికి అలవాటు పడకుండా ఉండాలంటే టైక్వాండో నేర్చుకోవడం ద్వారా అలాంటి చెడు వేసినాలకు దూరంగా ఉండడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా డ్రగ్స్ పై అధికారులు చేస్తున్న ప్రచారంలో తమ వంతు సాయంగా ఈ వినూత్న ప్రచారం చేస్తున్నామన్నారు. మా ప్రచారంతో ఒక్కరు మత్తుపదార్థాలు వీడి, గౌరవంగా జీవిస్తే చాలు అన్నారు. అంతేకాకుండా యువకులు చెడిపోకుండా ఉండేందుకు ప్రధానంగా తల్లిదండ్రులే బాధ్యత వహించాలన్నారు. ఆటలతో అలవాట్లు మారుతాయిదశ్రీనివాస్, తైక్వాండో కోచ్ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఉండాలంటే ఆటలు ఎంతో దోహదపడతాయి. ఆటలపై శ్రద్ధ ఉన్నప్పుడు ఈ మత్తు పదార్థాల అలవాటు దరిదాపుల్లోకి రాకుండా ఉంటాయి. పలు గ్రామాల్లో సమ్మర్ క్యాంపు ల ద్వారా తైక్వాండో నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు యువకులను పంపిస్తే ఈ మత్తు పదార్థాల దూరంగా ఉంటారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి పాటుపడదాం.

# ప్రభుత్వ విద్యా పరిరక్షణకై పోరాడుదాం

## ఛలో హైదరాబాద్ ,ర్యాలీ, ధర్నాను విజయవంతం..చేద్దాం

## తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి ఎం రఘు శంకర్ రెడ్డి పిలుపు




వాస్తవం : సిరిసిల్ల

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న అపసవ్య విధానాల వలన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం రోజురోజుకు నిర్వీర్యమై సంక్షోభం లోకి నెట్టబడుతున్నదని, మరోవైపు విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేట్కీకరణ విధానాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య ఉనికిని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న వైఖరికి నిరసనగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5 న హైదరాబాదులో ర్యాలీ,ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి ఎం రవిశంకర్ రెడ్డి తెలిపారు..తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు డి రామనాథ్ రెడ్డి అధ్యక్షతన సిరిసిల్లలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ విద్యాపరక్షణ కమిటీ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి ఎం రఘుశంకర్ రెడ్డి గారు ప్రసంగిస్తూ.... తెలంగాణ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు విద్యా రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని , పాఠశాలలు,మౌలిక భౌతిక వసతులు మెరుగుపరచాలని, అలాగే విద్యను కేంద్రీకరించే విధంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలను నిలిపివేయాలని, ప్రస్తుత గురుకులాలు ఉన్న ప్రాంతాలలోనే నిర్వహించాలని ,అలాగే తెలంగాణ విద్యా కమిషన్ సిఫారసు మేరకు నిర్మించాలనుకున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కూడా మానుకోవాలని, ప్రస్తుత ఉన్న పాఠశాలల్లోనే సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.. అలాగే జాతీయ విద్య విధానం 2020 అమలును తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించాలని కోరారు.ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రజలు,ప్రజాస్వామిక వాదులు ,పౌర సమాజం అందరూ కలిసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని, పరిరక్షించుకోవాలని బాధ్యతగా ముందుకు రావాలని బుద్ధి జీవులు, విద్యావేత్తలు ఆలోచించాలని రఘుశంకర్ రెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం ధర్నా కరపత్రాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాపరి రక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రాజేశ్వరరావు, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రుతి అంజయ్య, డిటి ఎఫ్ జిల్లా అధ్యక్షులు అవురం సుధాకర్ రెడ్డి ,జిల్లా,రాష్ట్ర నాయకులు డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, దొంతుల శ్రీహరి,మైలారం తిరుపతి,టి సురేష్,ఎన్ పర్శరాములు, జి శ్రీనివాస్, బి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సేకరించిన వరి ధాన్యం ఎప్పటికప్పుడు తరలించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

## ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు అందుబాటులో ఉంచాలి



వాస్తవం : వేములవాడ

రైతుల నుంచి సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ధాన్యం తరలించేందుకు సరిపడా వాహనాలు సమకూర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, బోయినపల్లి మండల కేంద్రం, కోరెం, బూరుగుపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తనిఖీ చేసి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరగా తూకం వేసి తరలించాలని, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. వర్షం కారణంగా తడిసిన ధాన్యం విషయంలో రైతులు అధైర్యపడకుండా ధాన్యం సేకరిస్తామని భరోసా కల్పించాలని సూచించారు. రైతులు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. తూకం వేసిన ధాన్యం లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్య పెంచుకుని కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.

# పాము కాటుతో బొంతలు అమ్ముకునే మహిళ మృతి



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండలం కేంద్రంలోని బొంతలు అమ్ముకుంటూ జీవనాధారం సాగించే గుగ్గిళ్ళ ఆంజనేయులు కిస్తాప్పు అతని వదిన అయినా గుగ్గిళ్ళ సరిత, భర్త.సుందర్ పాల్.అతని అన్న సుందర్ పాల్ మాడుగుల గ్రామంలో బొంతలు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు, రోజు మాదిరిగానే అతని అన్న కుటుంబ సభ్యులు మంగళవారం రోజు ఇంటిలోనే పడుకున్నారు వాళ్ళ ఇంటిలో కొన్ని బొంతలు కలిగి ఉన్నాయి.అతని వదినకు తెల్లవారుజామున నాలుగు గంటలకు మెడమీద ఏదో కరిచినట్లు అనిపించింది కానీ ఆమె దానిని అంతగా పట్టించుకోలేదు మరుసటి రోజు ఉదయం 6 గంటలకు అతని అన్న సుందర్ పాల్ అతని భార్యను నిద్ర లేపగా కళ్ళు తిరుగుతూ కిందపడి నాలుక మాట్లాడుతుండగా మందంగా మారగా ఏమైంది అని అడగగా ఆమె తన మెడ మీద ఏదో కరిచినట్లు అనిపించింది అని తెలిపింది అప్పుడు అతని అన్న చూడగా ఆమె మెడ మీద పాము కడిచిన ఘాట్లు గమనించారు ఏదో పాము బొంతలో ఉండి నిద్రపోతున్న సమయంలో ఆమెను కరిచినట్టుగా కనిపిస్తున్నది వెంటనే ఆటోలో అతని వదినను అమనగల్ లోని హాస్పటల్ చేర్పించినారు మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ ద్వారా డాక్టర్ సలహా మేరకు మహబూబు నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ఉదయం 11:00 గంటల సమయములో అక్కడ డాక్టర్లు ఆమెను పరిశీలించి చనిపోయిందని నిర్ధారణ చేసినారు కావున అతని వదిన చనిపోయిన విషయంలో ఏదో గుర్తు తెలియని పాము కరిచినట్లు అనుమానం వ్యక్తం చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మాడుగుల పోలీసులు తెలిపారు

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్



వాస్తవం : భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల రాష్ట్ర పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్గా నియమితులైన బుడగం శ్రీనివాస్ కి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెరిక కులస్తుల సంక్షేమం, కార్పొరేషన్ ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం.పెరిక కార్పొరేషన్ ద్వారా కులవృత్తిదారులకు మరింత చేయూతనందించేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కల్పించిన ప్రభుత్వానికి, సహకారం అందిస్తున్న మంత్రికి బుడగం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముందడుగు అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ వేల్ఫేర్ యూనియన్ ఆవిర్భావం



వాస్తవం : గోదావరిఖని

ఉమ్మడి జిల్లాలో ప్రాముఖ్యతను సంతరించుకున్న రామగుండం ప్రాజెక్టులోని "అంగన్ వాడీ" బడుల్లో సేవలు అందిస్తున్న అంగన్ వాడి టీచర్ల, హెల్పర్ల సంక్షేమం కోసం...విధి నిర్వహణలో ఏర్పడే సమస్యల శాంతియుత పరిష్కారం కోసం...ఐక్యమత్యమే మహబలంగా...నూతనంగా "ముందడుగు" (అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ వేల్ఫేర్ యూనియన్) ను ఆవిర్భావం చేశాం.ఈ మేరకు గురువారం ముఖ్య బాధ్యుల సమావేశంలో ఈ యూనియన్ ఏర్పాటు చేయటం జరిగింది.సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా... రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్య సలహాదారులుగా...రామగుండం మేయర్ మహంకాళీ స్వామి కన్వీనర్లు...రాకం శారద సింగంశెట్టి రజిత కొట్టూరి నర్మద అలుగువెల్లి శైలజ కరివేదొర్ సబిత తాడూరి మహేశ్వరి చీపెల్లి అంజనా దేవి దబ్బేట విజయ కో కన్వీనర్గా... గుండు అనిత, పూసాల పద్మ, గడ్డం వాణి కృతజ్ఞతలతో..."ముందడుగు" అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ వేల్ఫేర్ యూనియన్, రామగుండం ప్రాజెక్ట్



# చివరి గింజ వరకూ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు

ఇసుక రవాణా వాహనాలను ధాన్యం కొనుగోలుకు వినియోగించాలి

మే నెలాఖరులోగా యాసంగి కొనుగోళ్లు పూర్తి చేయాలి





వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

గురువారం పెద్దపల్లి ఐడిఓసీలో నిర్వహించిన యాసంగి ధాన్యం కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు గత ప్రభుత్వంతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధికంగా జరుగుతున్నాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,8 లక్షల మంది రైతులకు రూ.11 వేల కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.15 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి కోతలు లేకుండా పూర్తి మద్దతు ధరతోనే కొనుగోలు చేసి బాయిలర్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.మిల్లర్లకు ఏవైనా నష్టాలు వచ్చినా ప్రభుత్వం భరిస్తుందని,రైతులకు మాత్రం నష్టం జరగనివ్వమన్నారు.రైతుల చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లులు బకాయిలు, వడ్డీలు చెల్లిస్తే తిరిగి ధాన్యం కేటాయింపులు ఇస్తామని తెలిపారు.రాబోయే 4 నుంచి 5 రోజుల పాటు ఇసుక రవాణా నిలిపివేసి వాహనాలను పూర్తిగా ధాన్యం రవాణాకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సుమారు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండగా, ఎఫ్‌సీఐ కేవలం 51 లక్షల మెట్రిక్ టన్నులకే పరిమితమైందన్నారు.ఎఫ్‌సీఐ కేటాయింపులకు మించి అదనంగా 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు.డిసెంబర్ 2023 తర్వాత కనీస మద్దతు ధర విధానాన్ని కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు ఇప్పటివరకు అదనంగా రూ.16,479 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం వర్షాల కారణంగా కేవలం 9 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే తడిసిందని, ఆ ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు.అవసరమైతే అదనపు గోదాములు అద్దెకు తీసుకుంటామని చెప్పారు.కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు సార్లు ధాన్యం కొనుగోళ్లు జరిగినప్పటికీ ఎక్కడా ఒక్క కిలో ధాన్యానికి కూడా తరుగు పేరుతో కోత విధించలేదన్నారు.జిల్లాలో ఎక్కడైనా రైతుల నుంచి ఒక్క కేజీ ధాన్యం తరుగు తీసినట్లు తెలిసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మిల్లర్ల చేత రైతులకు పరిహారం ఇప్పిస్తామని హెచ్చరించారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి కూడా పెద్దఎత్తున ధాన్యం పెద్దపల్లికి వస్తోందని,అందుకు అనుగుణంగా రైస్ కేటాయింపులు పెంచాలని కోరారు.రైతులను ఇబ్బంది పెట్టే మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో యాసంగిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు.ఇప్పటివరకు రూ.788 కోట్ల విలువైన 3.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు.జూన్ 5 నాటికి 100 శాతం కొనుగోళ్లు పూర్తి చేస్తామని వెల్లడించారు.ఆన్‌లైన్ ఎంట్రీలు,ట్రక్ షీట్ జనరేషన్ ,రైతుల చెల్లింపుల్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు.జిల్లాలో 6.9 లక్షల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 5.7 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగంలో ఉన్నాయని,ఇంకా 1.2 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం అందుబాటులో ఉందన్నారు.మొక్కజొన్న కొనుగోళ్లు కూడా సమర్థవంతంగా కొనసాగుతున్నాయని,ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసి అవసరమైన నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్  శర్మ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో లక్షా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 185 కోనుగోలు కేంద్రాల ద్వారా 65 వేలు మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.భూపాలపల్లి జిల్లాకు సంబంధించి పెద్దపల్లిలో 20 వేల వరంగల్ లో 20 వేల మెట్రిక్ టన్నుల,హన్మకొండ లో 10 వేల మెట్రిక్ టన్నులు మిల్లింగ్ కొరకు పౌరసరఫరాల శాఖ అలాట్మెంట్ చేసిందని తెలిపారు.భూపాలపల్లి జిల్లాలో హర్వెస్టింగ్ కొన్ని  ప్రాంతాలలో ఆలస్యంగా జరుగుతుందని ,చాలా మండలాలో ఇంకా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావాల్సి ఉందని అన్నారు.మంత్రి ఆదేశాల మేరకు 100 మట్టి,ఇసుక రవాణా వాహనాలను కూడా ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు.భూపాలపల్లి జిల్లాలో స్టోరేజీ ప్లేస్  తక్కువగా ఉన్నందున ఇతర జిల్లాల మిల్లులకు కూడా ట్యాగ్ చేయాలని కోరారు.అంతకుముందు పెద్ద కలవల్ల ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి గంగయ్య సురేష్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ జిల్లా సహకార అధికారి శ్రీమాల,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని కాలిందిని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



షాజీ పాల్ ఆర్మీ,సింగరేణిలో సేవలు చేయడం అభినందనీయం

వాస్తవం : రామగిరి

గురువారం కల్వచర్ల గ్రామంలో అర్జీ త్రీ ఏరియా ఓసీ--టులో ఇపీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న షాజీ పాల్ తన పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా షాజీ పాల్ మాట్లాడుతూ...జీవితంలో మనం పొందిన దానిలో కొంతైనా సమాజానికి తిరిగి ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత.నా పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది.పేద వారికి సహాయం చేసే అవకాశం కల్పించిన లయన్స్ క్లబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ,షాజీ పాల్ గతంలో ఆర్మీలో దేశ సేవ చేసి,అనంతరం సింగరేణిలో ఉద్యోగ బాధ్యతలు ని ర్వర్తించడం గర్వకారణం.ఈ నెలలో సింగరేణి ఉద్యోగం ను ంచి విరమణ పొందుతున్న సందర్భంలో కూడా సమాజ సేవ ను మరవకుండా,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ మర్రి శరణ్య ద్వారా పేద కుటుంబానికి సహాయం చేయాలని ముందుకు రావడం అభి నందనీయం. సేవా భావం ఉన్న వ్యక్తులు సమాజానికి ఆ దర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ డా.శరణ్య యాదవ్,జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి క్లబ్ ప్రధాన కార్యదర్శి మీసాల సత్య నారాయణ ,క్లబ్ నూతన సభ్యురాలు పట్నం వసుంధర,వార్డు సభ్యురాలు చిట్టెంపెల్లి భాగ్యలక్ష్మి కొట్టే స్వామి,గ్రామస్తులు పా ల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఆసక్తికరమైన సన్నివేశం



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం ఆసక్తికరమైన సన్నివేశం నెలకొంది.బక్రీద్ పండుగ వేళ గురువారం ముస్లింల వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్లకార్డులతో ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు నిరసన తెలిపారు.ఆవుల పేరుతో జరుగుతున్న దాడులను అరికట్టాలని విన్నపం చేశారు.పండుగలో ఆవులను బలి ఇవ్వకూడదని పిలుపునిచ్చారు.నెమలిలా ఆవుకు జాతీయ హోదా కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు.శాంతియుత వాతావరణంలో  ముస్లిం పెద్దలు ప్రార్థనలు పూర్తి చేశరు.

# ఘనంగా గంగమ్మ తల్లి కళ్యాణం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ గంగమ్మ ఆలయంలో శ్రీ గంగమ్మ తల్లి కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 27 నుండి 31 వరకు ప్రతిష్ఠాపన కార్యక్రమం తో పాటు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈనెల 27 న గణపతి మూల మంత్రం, స్వస్తి పుణ్యవచన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో గణపతి ప్రతిష్టాపగంగమ్మ తల్లి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పూర్ణహోతి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, స్థానిక సర్పంచ్ కటకం మల్లేశం, బిజెపి నాయకులు అల్లాడి రమేష్, మోకిలే విజేందర్, జింక మధు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు. శుక్రవారం గంగమ్మ బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆదివారం పోచమ్మ బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం నాయకులు పందిరి శ్రీనివాస్, పందిరి లచ్చయ్య, పల్లికొండ లచ్చయ్య, గవస్కర్, రాజేష్, రవి, అశోక్, పందిరి నర్సయ్య, తోపారపు నర్సయ్య, దత్తయ్య, సత్తయ్య, పోచయ్య తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి వెంకటి ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు నెంబర్ వెంకటి మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు

## ఈద్గాలు, మసీదుల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, కరుణ, శాంతికి ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఈద్గాలు, మసీదుల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ప్రార్థనల సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఈద్గాల వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. ప్రజలంతా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ సోదరభావంతో పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈద్గాలు, మసీదులు, ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సీపీ సూచించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు స్థానిక పోలీసులను లేదా డయల్-100ను సంప్రదించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

# ఉపాధి హామీ పనిలో గుండెపోటు కూలీ మృతి



వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన డాకూరి అనిల్ రెడ్డి ఉపాధి హామీ పనులకు వెళ్లి పని చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. ఎండ వేడికి తాళలేక అస్వస్థతకు గురైన అనిల్ రెడ్డిని వెంటనే చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబాన్ని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించారు. వడదెబ్బ బారిన పడకుండా ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

# రాచర్ల తిరుమల దేవస్థానం సందర్శించిన పీఠాధిపతి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోరాచర్ల బొప్పపూర్ ఆలయానికి మకర తోరణాలను బహుకరించిన శ్రీ శివ పరాశక్తి పీఠాధిపతి శ్రీ మనోహర్ రాజు కుటుంబ సామెతంగా ఆలయానికి వచ్చి మకర తోరణాలను కమిటీ సభ్యులకు అందించారు. వారికి వారి కుటుంబానికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని రాచర్ల తిమ్మాపురం భక్తులు పీఠాధిపతి అక్షరాలతో సంతోషం వ్యక్తం చేశారు.

# ఆంధ్రజ్యోతి సీనియర్ విలేఖరి శ్రీరాం రమేశ్ అకస్మిక మృతి

## ప్రముఖులు నివాళులు



వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ పత్రిక విలేఖరి శ్రీరాం రమేశ్ ఆకస్మికంగా మరణించిన వార్త తెలుసుకొని, వారి స్వగృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ ప్రగాఢ అంత్య సంతాపం తెలిపారు ఈగ మల్లేశం, కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్. రమేశ్ గత రెండు దశాబ్దా లుగా ఆంధ్రజ్యోతి పత్రికకు వార్తలు అందిస్తూ అనేక ప్రజా సమస్యలను వెలుగు పరచిన ప్రతిష్ఠాత్మక జర్నలిస్ట్ అని ఆయన వివరించారు. వివాదరహితుడిగా, సౌమ్య స్వభావంతో ప్రజల మధ్య విశేష గుర్తింపు పొందిన వ్యక్తిగా రమేశ్ సేవలను ప్రజలు గుర్తుంచుకుంటారని, ఆయన మరణం స్థానిక మీడియా కమ్యూనిటీకి భారీ లోటు అని మల్లేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిలివేరు కుమారస్వామి, పెద్దూరి సంజీవ్ రావు, సమ్మెట శ్రీను, కరిమిల్ల సంపత్ రావు, భుషబోయిన సంపత్ యాదవ్, గుమ్మడి హరిబాబు, నందిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190

